జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

ఆదివారం, ఏప్రిల్ 14, 2024 పేజీలు : 06

# కనీస మద్దతు ధర కల్పించాలి

ప్రజా జ్యోతి కరీంనగర్ బ్యూరో: రైతులను ఎలాంటి ఇబ్బంది పెట్టకుండా నిర్వాహకులు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. కచ్చితంగా ధాన్యాన్ని కనీస మద్దతు ధరతో కొనుగోలు చేయాలని సూచించారు. శనివారం కొత్తపల్లి మండలం మల్కాపూర్, బద్దిపెల్లి గ్రామాల్లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు ఎన్ని క్వింటాళ్ల ధాన్యం కేంద్రాలకు వచ్చింది.. ఆయా సెంటర్ల పరిధిలో ఎంత మంది

మిగతా 2లో..



- తక్కువ ధరకు ధాన్యం కొంటే చర్యలు తీసుకుంటాం..
- రైతులను ఇబ్బంది పెట్టవద్దు..
- టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలి..
- ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి..
- ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురండి..
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- మల్కాపూర్, బద్దిపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

## నేను రాజకీయ నాయకున్ని తప్పకుండా రాజకీయం చేస్తా

### ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు



మంథని, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి): పెద్దపల్లి జిల్లా మంథని బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో ఆత్మీయ అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సేవ సంఘం,పట్టణ బ్రాహ్మణ బంధువులు మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ను ఘనంగా సన్మానించారు.అనంతరం మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూనేను ఒక రాజకీయ నాయకుడిని, రాజకీయాల్లో ఉన్నానని, మంచి పనుల కోసం తప్పకుండా రాజకీయం చేస్తానని అన్నారు. తన తండ్రి మృతి చెందిన నాటి నుంచి నేటి వరకు 25 సంవత్సరాల కాలంగా మాకు మా

మిగతా 2లో..

## వడ్డీ వ్యాపారుల నివాసాల్లో పోలీసుల సోదాలు

- భారీ మొత్తంలో నగదు, లక్షల విలువ గల ప్రామిసారి నోట్స్, చెక్కులు స్వాధీనం
- పలువురు వ్యాపారులపై కేసులు నమోదు చేసిన పోలీసులు
- మూడు మండలాల్లో ఒకేసారి పోలీసుల సోదాలు
- డివిజన్ లో ఉలిక్కిపడిన అక్రమ వడ్డీ వ్యాపారులు



మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) : మెట్ పల్లి డివిజన్ పరిధిలో అక్రమ వడ్డీ వ్యాపారులు ఉలిక్కిపడ్డారు. శనివారం జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు మెట్ పల్లి పట్టణంతో పాటు, మెట్ పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల్లో ఒకేసారి సోదాలు నిర్వహించడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఇటీవల ఏ ప్రాంతాల్లో కొందరు వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా వడ్డీ వ్యాపారం నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు మెట్ పల్లి డివిజన్ పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో

మిగతా 2లో..

# కరువు తెచ్చిన జ్ఞాపకాలు

### మిడ్ మానేరు నీళ్లు తగ్గడంతో ప్రత్యక్షమైన ముంపు గ్రామాలు

పాత ఊర్లను సందర్శిస్తున్న నిర్వాసితులు

జ్ఞాపకాలు నెమరువేసుకుంటున్న నిర్వాసితులు

వేములవాడ, ఎప్రిల్ 14, (ప్రజాజ్యోతి): బోయినిపల్లి మండలం మానువాడ వద్ద మానేరు వాగుపై గతంలో శ్రీ రాజరాజేశ్వర మధ్య మానేరు జలాశయాన్ని 27.55 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించారు. నిర్మాణ సమయంలో బోయిన్పల్లి, వేములవాడ, ఇల్లంతకుంట, తంగళ్లపల్లి మండలాల్లో 12 గ్రామాలు పూర్తిగా ముంపుకు గురయ్యాయి. మరో రెండు గ్రామాలు పాక్షికంగా ముంపు భారీన పడ్డాయి. ప్రస్తుతం మధ్యమానేరులో ఎండ తీవ్రత, నీటి విడుదల లేకపోవడంతో నీళ్లు డెడ్ స్టోరేజికి వెళ్లాయి. ప్రస్తుతం ప్రాజెక్ట 6.8 టీఎంసీల నీరు ఉంది. దీంతో ముంపుకు గురైన అనుపురం, వరుదవెల్లి

మిగతా 2లో..







## వడ్డీ వ్యాపారుల నివాసాల్లో
# పోలీసుల సోదాలు



మొదటిపేజీ తరువాయి..

అక్రమ వడ్డీ వ్యాపారుల ఇళ్లల్లో సోదాలు నిర్వహించి భారీ మొత్తంలో నగదుతో పాటు, చెక్కులు, ప్రామిసరీ నోట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మెట్ పల్లి పట్టణంలోని చైతన్య నగర్ కు చెందిన ర్యాగళ్ల ఏలేశ్వర్ నివాసంలో రూ. 15 లక్షల విలువ గల రెండు ప్రామిసరీ నోట్లు, 18 ఎమ్టీ చెక్కులు, రూ. 8.34 లక్షల విలువ గల మరో ఏడు చెక్కులు, మూడు లక్షల నగదు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చైతన్య నగర్ కు చెందిన వేముగంటి భూమేశ్వర్ నివాసంలో రూ. 63 లక్షల విలువగల 10 ప్రామిసరీ నోట్లు, 7 ఎమ్టీ చెక్కులు, రూ. 3 లక్షల విలువ గల మరో చెక్కు, ఒక లక్ష రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. ద్యావనపల్లి రాజారామ్ నివాసంలో రూ. 5.70 లక్షల విలువగల ప్రామిసరీ నోట్లు, ఒక లక్ష రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నారు. ఇబ్రహీంపట్నం మండలంలో గోదూర్ గ్రామానికి చెందిన బండి పురుషోత్తం దగ్గర 17 ప్రామిసరీ నోట్స్ వాటి విలువ రూ.80,3000, ఎమ్టీ చెక్కు దాని విలువ రూ.30,000, 23 చిన్న నోట్ బుక్స్, 2 మీడియం నోట్ బుక్స్ మొత్తం విలువ రూ.8,33,000 అలాగే సత్తక్కపల్లి గ్రామానికి చెందిన ఆరేళ్ల రాజా గౌడ్ వద్ద 18 ప్రామిసరీ నోటులు వాటి విలువ రూ.36,45,000, 18 చిన్న నోట్ బుక్స్, మీడియం నోట్ బుక్స్ ఒక లాంగ్ నోట్ బుక్ నగదు రూ.1,69,370, మొత్తం విలువ 38,14,370 సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిం దిని తెలిపారు. మల్లాపూర్ మండలంలో సోదాలు నిర్వహించి నప్పటికీ ఇక్కడ అక్రమ వ్యాపారం నిర్వహించే వారు దొరక లేదు. కాగా మెట్ పల్లి పట్టణంలో రాత్రి సమయం వరకు సోదాలు జరిగినట్లు పోలీసులు తెలిపారు.

## కనీస మద్దతు ధర కల్పించాలి

మొదటిపేజీ తరువాయి..

రైతులు ఉన్నారు.. ఇంకా ఎన్ని క్వింటాళ్ల ధాన్యం రానుంది.. అన్ని సౌకర్యాలు కల్పించారా.. అని అధికారులను జిల్లా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వరి ధాన్యం తేమ శాతాన్ని స్వయంగా పరిశీలించారు. సరైన తేమశాతం వచ్చేలా ధాన్యాన్ని ఆరబెట్టాలని రైతులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ధాన్యాన్ని కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తరుగు, తేమ శాతం పేరిట ధాన్యానికి ఎలాంటి కోత విధించకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. రైస్ మిల్లర్లు సైతం ధాన్యం విషయంలో ఎలాంటి ఇబ్బందులు పెట్టవద్దని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా రైతులు తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్లు అందు బాటులో ఉంచాలని సూచించారు. అధికారులు హమాలీలు, రైతుల కోసం తాగునీరు, విశ్రాంతి తీసుకునేందుకు నీడ వసతి కల్పించాలని పేర్కొన్నారు. ఒకవేళ వర్షం కురిస్తే ధాన్యం తడవ కుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలతో పాటు రైస్ మిల్లర్లకు నాణ్యమైన గన్నీ బాగులు అందించాలని సూచించారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. సరైన తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. ఆయా సెంటర్ల ఇన్చార్జులు, మిల్లర్లు ధాన్యాన్ని తక్కువ ధరకు కొనవద్దని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ రైతులకు అండగా నిలవాలని సూచించారు. ఎక్కడ ఏ చిన్న పొరపాటు జరిగిన తగిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. మల్యాపూర్ లో కొనుగోలు కేంద్రం వద్ద విశ్రాంతి తీసుకునేందుకు షెడ్డు నిర్మించాలని జిల్లా కలెక్టర్ కు రైతులు వినతి పత్రం అందజేశారు. ప్యాడీ క్లీనర్, తాగునీటి వసతి, షెడ్డును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డీఎం రజనీకాంత్, డిప్యూటీ తహసీల్దార్ సురేందర్, ఆర్ఐ అరుణ్, పలు అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# నేను రాజకీయ నాయకున్ని తప్పకుండా రాజకీయం చేస్తా

మొదటిపేజీ తరువాయి..

కుటుంబానికి అండగా నిలబడ్డ ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. నాపైనా కుటుంబం పై ఎన్ని రకాల దూషణలు చేసిన ప్రజాసేవలో అలాంటివి పడాల్సి వస్తుందని వాపోయారు. తాను మర్డర్లు చేయడానికో ఇతరులను కొట్టడానికో నా శక్తిని ఉపయోగించలేదని తెలిపారు. నాకు ఓటు వెయ్యని వారు భయపడాల్సిన అవసరం లేదని సూచించారు. నేను ఒక టీచర్ ను కాదు, ఫిలాసఫర్ ను కాదు, రాజకీయ నాయకున్ని తప్పకుండా రాజకీయాలు చేస్తా అని తెలిపారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో తనతో పాటు కార్యకర్తలను అనేక ఇబ్బందులకు గురిచేసిందని తెలిపారు.చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని, ప్రతి ఒక్కరం చట్టం పరిధిలో ముందుకు పోవాలని సూచించారు. మంథని నియోజకవర్గ నుంచి ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొందానని, నేటికీ మా తండ్రి అడుగు జాడల్లో నడవలేకపోతున్నానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ప్రజలకు మా తండ్రి ప్రేమ, వాత్సల్యాన్ని పంచారని, అలా మా తండ్రి అడుగుజాడల్లో నడవడాని కిప్రయత్నిస్తున్నానని అన్నారు. పది సంవత్సరాల కాలంలో గత ప్రభుత్వం తనతో పాటు తన కార్యకర్తలపై అనేక కేసులను పెట్టిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాదని ఎద్దేవా చేశారు. కానీ ఈ రాష్ట్ర ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారని కాంగ్రెస్ పార్టీని ఆదరించారని అన్నారు. ఈ ప్రాంతం మంథని ముద్దుబిడ్డగా మంత్రి పదవిని చేప ట్టానని తెలిపారు. టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బ్రాహ్మణ సామాజిక వర్గానికి ఒక్కరికి కూడా మంత్రి పదవి ఇవ్వలేదని, కాంగ్రెస్ పార్టీలో తనకు మంత్రి పదవి దక్కిందని తెలిపారు. నేను చెప్పే మనిషిని కాదని, పనులను చేసి చూపించే మనిషినని ఆయన అన్నారు. తాను చిన్నప్పటి నుంచి అధికారంను చూస్తున్నానని, మంథని ప్రజల ఆశీర్వాదం తో, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అవకాశంతో రాష్ట్రంలో మంచి నాయకునిగా ఉంటూ ప్రజాసేవలో తరిస్తానని అన్నారు.ఎల్లప్పుడూ మీ ఆశీర్వాదం ఉండాలని రాజకీయంగా నాపై ఎంతో మంది బురద చల్లుతారని, దాని ఎదుర్కోవడం నా బాధ్యత అని అన్నారు. మంథని నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకువెళ్లడం కోసం తన వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. అతి క్లిష్టంగా ఉన్న ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్లడానికి నాతో పాటు సహచర మంత్రులంతా కలిసి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంలో అనేక సమస్యలు ఎదుర్కో వాల్సి వస్తుందని అన్నారు. నీటి కోసం అనేక ప్రయత్నా లను చేస్తున్నాం. శ్రీ పాద ఎల్లంపల్లి నుంచి మంథని, ముత్తారంకు రెండు టీఎంసీల నీటిని, రాబోయే కాలంలో పత్తిపాక రిజర్వాయర్ ఏర్పాటు చేసుకుంటే, మంథని పెద్దపల్లి ప్రాంతానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఐదు సంవత్సరాల కాలంలో పత్తిపాక రిజ ర్వాయర్ ను భగవంతుని ఆశీస్సులతో కడతామని తెలిపారు. నేను ప్రభుత్వంలో ఉన్నాను, ఎవరికైనా చెడు చేయాలంటే నిమిషం పట్టదు, అది నా ధర్మం కాదని తెలిపారు. చిన్ననాటి నుంచి అధికారంలోనే ఉన్నాం. కొంతమందికి జీవితాంతం అధికారం ఉంటుందని ఆలోచనలు చేస్తారు. అధికారం ఉంటే పదిమందికి మేలు చేయాలని సూచించారు. అధికారం అందరికీ రాదు కొంతమందికి లభిస్తుంది. మంథని సరస్వతి కేంద్రం. ఈ ప్రాంత ముద్దుబిడ్డగా మంచి పేరు తీసుకు వచ్చే విధంగా కృషి చేస్తాను. మంథని ప్రజల ఆశీర్వాద ముతో ఈ రాష్ట్రానికి 40 వేల కోట్ల పెట్టుబడులను తీసుక రాగలిగామని అన్నారు. చట్టాన్ని నమ్ముకుని చట్టం పరిధిలో తప్పకుండా రాజకీయం చేస్తానని హితవు పలికారు.

# కరువు తెచ్చిన జ్ఞాపకాలు

మొదటిపేజీ తరువాయి..

, నీలోజిపల్లి, కొదురుపాక, శభాష్పల్లి గ్రామాలు దర్శ నమిస్తున్నాయి. ఆనాడు జనానికి నీరు అందించాలనే వారి త్యాగం, జలాశయ నిర్మాణంతో సకలం కోల్పోయి, పుట్టి పెరిగిన ఊరు విడిచి వెళ్లారు. బరువె క్కిన హృదయాలతో ఇళ్లు, జ్ఞాపకాలను వదిలి వెల్లిన వాళ్లు మళ్లీ పగిలిన గోడలు, విరిగిన అరుగులు, ఎండి పోయిన చెట్లను, నిత్యం పూజలు చేసిన గ్రామ దేవత లను చూసి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటు న్నారు. తీవ్రమైన కరువు నెలకొనడంతో జలాశయం



డెడ్ స్టోరేజికి నీళ్లు పడిపోయాయి. దీంతో గత కొద్ది సంవత్సరాలుగా నీటితో మునిగిపోయిన తమ ఉళ్లు, రోడ్లు, ఆలయాలు, కనిపించడంతో నిర్వాసితులు పాత గ్రామాలను సందర్శిస్తున్నారు. పాత ఉళ్లలోకి వెళ్లి, బరువెక్కిన హృదయాలతో పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటున్నారు. కొందరు మహిళలు తమ కూలి పోయిన ఇళ్ల వద్ద కన్నీరు పెట్టుకుంటున్నారు. తమ ఇండ్లు, వీధుల్లో తిరుగుతున్నారు. సెల్ఫీలు తీసుకుం టున్నారు. గ్రామ కూడళ్లు, పంచాయతీ భవనాలు, నీటి ట్యాంకులు, పశువుల కొట్టాలను మరోసారి చూసుకుంటున్నారు. అనుపురంతో రామప్ప ఆలయంలో భక్తులు వెళ్లి దర్శించుకుంటున్నారు. ఆయా గ్రామాల్లోని పాత ఆలయాల్లో కొందరు పూజలు చేస్తున్నారు. మరికొందరు మళ్లీ తమ ఆనవా ళ్లను చూడలేమనుకున్నామని, కరువుతో తాము కట్టుకున్న ఇళ్లను చూస్తున్నామని చెబుతున్నారు.







# పెద్దపల్లి గడ్డమీద ఎంపీగా గడ్డం వంశీకృష్ణ ను ఆశీర్వదించాలి

**వంశీ గెలిస్తే యువతకు ఉపాధి**
**మొరిగే కుక్కలను పట్టించుకోవద్దు**
**పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల**
**సన్నాహక సభలో ఐటీ మంత్రి శ్రీధర్ బాబు**

మంథని, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి): పెద్దపల్లి పార్లమెంటరీ ఎన్నికల సన్నాహక సభ ను మంథని శివ కిరణ్ గార్డెన్స్ లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఐటి పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు భారీగా హాజరైన కాంగ్రెస్ పార్టీ కార్య కర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీని భారీ మెజార్టీతో గెలిపించుకుంటే యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. కాకా కుటుంబం చాలాకాలంగా రాజకీయాల్లో ఉంటూ ప్రజలకు సేవ చేస్తూ వస్తుందని అన్నారు. విద్యావంతుడు పారిశ్రామికవేత్త అయిన గడ్డం వంశీని గెలిపించడానికి కార్యకర్తలంతా రాబోయే నెల రోజులు కష్టపడి పని చేయాలని సూచించారు. కొందరు పిచ్చికుక్కల మాదిరిగా మొరుగుతున్నారని వారి గురించి పట్టించుకో వద్దని అన్నారు. చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ మంథని ప్రాంతంలో పరిశ్ర



మల స్థాపనకు సహకరించాలని కోరారు. తాను మంథని ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్నానని శ్రీపాదరావు ఆశయ సాధనకు ఎల్లప్పుడు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**శ్రీపాదరావు జీవితం స్ఫూర్తిదాయకం**
**పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ**

సర్పంచ్ స్థాయి నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ గా ఎదిగిన శ్రీపాదరావు జీవితం స్ఫూర్తిదాయక మని పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి వంశీకృష్ణ అన్నారు. మారుమూల ప్రాంతమైన మంథని ప్రాంతాన్ని స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు అభివృద్ధి పథంలో నడిపించార న్నారు. తండ్రి తర్వాత తండ్రికి తగ్గ తనయునిగా శ్రీధర్ బాబు ఒక రోల్ మోడల్ గా నిలిచారని అన్నారు. శ్రీధర్ బాబును మంథని ప్రాంతం నుంచి ఐదు సార్లు గెలిపించా



రంటే శ్రీధర్ బాబు ప్రజల గుండెల్లో ఎలా నిలిచిపోయారో అర్థమవుతుందని అన్నారు. శ్రీధర్ బాబును గెలిపించిన ట్టుగానే మంథని ప్రాంతం నుంచి తనను భారీ మెజారి టీతో ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. శ్రీధర్ బాబు సహకారంతో మంథని ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐటి మంత్రి శ్రీధర్ బాబుతో పాటు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్, ధర్మారం ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్, మినిమం వేజ్ బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్, ఐ ఎన్ టి యు సి నాయకులు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీపాద సేవలు అనుసరణీయం

**రామగుండం ఎం ఎల్ ఏ రాజ్ ఠాకూర్**

గోదావరిఖని, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ దివంగత దుద్దిల్ల శ్రీపాద రావు సేవలు అనుసరణీయం అని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు.శనివారం స్థానిక ప్రధాన చౌరస్తాలో జరిగిన 25వ వర్ధంతి కార్యక్రమానికి రాజ్ ఠాకూర్ హాజరైబెల్లంపల్లి,చెన్నూరు ఎమ్మెల్యేలు గడ్డం వినోద్ గడ్డం వివేక్, రామగుండం కార్పొరేషన్ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీ టిపిసిసి కార్యదర్శి కల్వ లింగస్వామి తో కలిసి శ్రీపాద చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోపాటు ఉమ్మడి రాష్ట్రం తో పాటు పార్టీకి అనేక సేవలు అందించారన్నారు. శ్రీపాద రావు చేసిన సేవలను కొనియాడారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ, దాని అనుబంధ సంఘాల నాయకులు మహంకాళి స్వామి, నాయిని ఓదెల, బొమ్మక శైలజ, రాజేష్, గుమ్మడి రవి, తాళ్లపెల్లి యుగంధర్, ఎం డి యాకూబ్, ఫజల్ బేగ్, కోటేశ్వర్, నాయిని మల్లేష్, కళ్యాణి సింహాచలం, కొప్పుల శంకర్, ఎండి ముస్తఫా,గట్ల రమేష్, దాసరి ఉమాదేవి, సాంబమూర్తి,జనక్ ప్రసాద్, వెంకట్రావు, నర్సింహారెడ్డి, ధర్మపురి పాల్గొన్నారు.

## శ్రీపాదరావు ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**ఎమ్మెల్యే విజయరమణ రావు**



సుల్తానాబాద్ ఏప్రిల్ 13( ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ పట్టణంలోని నెహ్రూ చౌరస్తా వద్ద మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు 25వ వర్ధంతి వేడుకలను శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించి స్వర్గీయ శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన పెద్దపెల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో శాసనసభను గొప్పగా నిర్వహించడంలో తనదైన పాత్ర పోషించిన దుదిల్ల శ్రీపాద రావు మన మధ్యలో లేకపోవడం భాదకరమని, ఆయన అడుగుజాడల్లో ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని అన్నారు. సుల్తానాబాద్ పట్టణానికి శ్రీపాద రావు గారికి విడదీయలేని అనుబంధం ఉందని, వారిని గుర్తు చేసుకుంటూ ఘన నివాళులు అర్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మినపల ప్రకాష్ రావు అంతటి అన్నయ్య గౌడ్ శ్రీగిరి శ్రీనివాస్ సాయిరి మహేందర్ చిలుక సతీష్ కల్లెపల్లి జానీ సంతోష్ రావు అబ్బాయి గౌడ్ పడాల రాములు దున్నపోతుల రాజయ్య న్యతారి శ్యామ్ కుమార్ కిషోర్ కోటగిరి రమేష్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేసే వరకు పోరాటం చేస్తాం

గోదావరిఖని, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి): పార్లమెంట్ ఎన్నికలలో ప్రశ్నించే గొంతుక టిఆర్ఎస్ పెద్దపల్లి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే, ఆ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ విజ్ఞప్తి చేశారు.శనివారం రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 9వ డివిజన్ జనగామ, 12వ డివిజన్ విఠల్ నగర్ లో గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జనగామ ఐకేపీ సెంటర్ వద్ద రైతులను కలుసుకొని వారిని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు పోరాటాలు నిర్వహిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. రైతులకు ఇచ్చిన మాట



ప్రకారం క్వింటాల్ కు రూ.500లు ఇవ్వాలని, మహిళలకు ఇచ్చిన గృహలక్ష్మి పథకాన్ని వెంటనే అమలు చేసి వారి అకౌంట్ లో రూ.2500 లను జమ చేయాలని , లేనిపక్షంలో ఓటు అడగడానికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులను మహిళలు నిలదీయాలని పిలుపునిచ్చారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి తెలంగాణ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ఇప్పటివరకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేయకుండా ప్రజలను ఎన్నో ఇబ్బందులకు గురిచేస్తుందని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన ఈ పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపు కోసం కృషి చేసే కార్యకర్తలకు, నాయకులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంతుందని భరోసానిచ్చారు. కొప్పుల ఈశ్వర్ ప్రజలు ఆశీర్వదించి ఒక అవకాశం ఇచ్చి ఎంపీ గా గెలిపించాలని ప్రజలను ఆయన కోరారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి




మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి) : మెట్ పల్లి అనురాధ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు డాక్టర్ పూదరి శ్రీనాథ్ గౌడ్ శనివారం కోరారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంతోమంది పేద ప్రజలు వైద్యం చేయించుకోలేని పరిస్థితుల్లో ఉన్నారని, అలాంటి వారికి ఈ శిబిరంలో వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. మెట్ పల్లి, కోరుట్ల పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజల సౌకర్యార్థం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో అనురాధ చిల్డ్రన్స్ హాస్పిటల్ లో ఈనెల 14న ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిబిరంలో భాగంగా బీపీ, షుగర్ పరీక్షలు చేయడంతో పాటు ఉచితంగా మందులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. షుగర్, చర్మ గుండె సంబంధిత వ్యాధులకు ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే విధంగా నెలలు నిండని పుట్టిన పిల్లలకు, తక్కువ బరువుతో పుట్టిన పిల్లలకు ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించనున్నారు తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 8125013019, 8125023019 లలో సంప్రదించాలని కోరారు.



## జడ్పీ చైర్మన్ పుట్ట మధు కు నోటీసులు జారీ

మంథని, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి): బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇన్చార్జి ,పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ కు మంథని పోలీసులు నోటీసులు జారీ చేశారు.గత నాలుగు రోజుల క్రితం సాగునీరు లేక ఎండిన పంటలకు నష్ట పరిహారం అందించాలని,వరి పంటకు క్వింటాల్ కు రూ. 500 బోనస్ చెల్లించాలని డిమాండ్ తో మంథని ప్రధాన చౌరస్తాలో రైతుల పక్షాన నిరసన దీక్ష చేపట్టారు.ఈ క్రమంలో మంథని పోలీసులు జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులపై కేసు నమోదు చేసి నోటీసులు జారీ చేశారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత



**చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు**

సుల్తానాబాద్ ఏప్రిల్ 13( ప్రజా జ్యోతి) పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా వ్యవహరించాలని మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 13,14వ వార్డు(పూసల )ల లో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టి కాలనీలో పర్యటించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలనీలు శుభ్రంగా ఉంటే ఎలాంటి రుగ్మతలు దరి చేరవని ప్రతి ఒక్కరూ విధిగా తడి పొడి చెత్తను వేరుచేసి మునిసిపల్ వాహనం తో వచ్చిన సిబ్బందికి అందించాలని మురుగు కాలువలలో చెత్త చెదారం వేయవద్దని ప్లాస్టిక్ గాజు సీసాలు ఇతరత్రా నిలువ చేసి సిబ్బందికి అందించాలని కవర్లు ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా నిషేధించాలని వాటి ద్వారా అనేక రుగ్మతలు ఎదురవుతాయని అన్నారు కాలనీలను పరిశుభ్రంగా ఉంచుకుంటే తద్వారా మున్సిపల్ పూర్తిగా స్వచ్ఛ మున్సిపల్ గా మారుతుందని రోడ్ల పై ఇంటి చుట్టుపక్కల ఎలాంటి పిచ్చి మొక్కలు చెత్త చెదారం లేకుండా శుభ్రంగా ఉంచుకుంటే దోమలు ఈగలు దరిచేరకుండా పరిశుభ్రంగా గృహాలు ఉంటాయని అన్నారు విధిగా ప్రతి ఒక్కరు సహకరించి సుల్తానాబాద్ మున్సిపల్ ను స్వచ్ఛ మున్సిపల్ గా మార్చేందుకు సహకరించాలని కోరారు అనంతరం పూసాలలో బొడ్రాయి కోసం చేస్తున్న పనులను పర్యవేక్షించారు అలాగే మున్సిపల్ మంచినీటి ట్యాంక్ ను పరిశీలించి ట్యాంకు వద్ద పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలని మున్సిపల్ సిబ్బందికి ఆదేశించారు వాటర్ ట్యాంక్ పరిసరాలను ఎప్పుడు శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్ తోపాటు కాలనీవాసులు పలువురు పాల్గొన్నారు.

## ఇసుక టెండర్లను రద్దు చేయాలి

**రానున్న రోజులలో ఆందోళన ఉధృతం చేస్తాం**
**సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం**



సుల్తానాబాద్ ఏప్రిల్ 13( ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మండలంలోని గట్టెపల్లి గ్రామ మానేరు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఇసుక టెండర్లలు రద్దు చేయాలని గత 8 రోజులుగా అఖిలపక్షం ఆధ్వర్యంలో నిరాహారదీక్ష శిబిరాన్ని సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలో ఇసుక మాఫియా యథేచ్ఛగా కొనసాగుతున్న ప్రభుత్వం సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వ్యహరిస్తున్నారు పేద ప్రజలు ఇల్లు కట్టుకోవడానికి ఇసుక తీసుకవెళ్తే అధికారులు వారిని పట్టుకొని కేసులు నమోదు చేస్తారు మరి ఇష్టానుసారంగా అనుమతులు లేకుండా ఇసుక దోపిడీ చేసేవాళ్ళు పై అందుకు చర్యలు తీసుకోవడంలేదని అన్నారు గట్టెపల్లి మనేరులో ఇసుక లేదని ఇందులో ఇసుక తీసుకు వెళ్లవద్దని ఆ గ్రామ ప్రజాలు సంబంధిత అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన ఎందుకు అధికారులు పట్టించుకోవడం లేదన్నారు ఇప్పటికే ఇసుక తీయడం వల్ల భూగర్భజలాలు అడుగంటిపోయి నీళ్లు లేక పొలాలు ఎండిపోయి రైతన్నలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు వారి గోడు వీళ్లకు పట్టదా అని అన్నారు ఇట్టి విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామన్నారు వారు పట్టించుకోకపోతే సీపీఐ ఆధ్వర్యంలో అన్ని పార్టీలను ప్రజలను ఐక్యం చేసి మరింత ఆందోళనలు చేపడుతామని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోడం స్వామి ఎంపిటిసి శీలం శంకర్ రాజమౌళి సంపత్ శంకర్ ఉదయ్ రమేష్ బండారు సదానందం మాచర్ల అంజి రాజు నరేష్ గ్రామ ప్రజలు వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీపాద రావు 25వ వర్దంతి సందర్భంగా నివాళులర్పించిన మంత్రి శ్రీధర్ బాబు

మంథని, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి)మంథని పట్టణంలోని శివ కిరణ్ గార్డెన్స్ లో అజాత శత్రువుస్వర్గీయ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు 25వ వర్ధంతిని మంథని పట్టణంలోని శివ కిరణ్ గార్డెన్స్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీపాద రావు చిత్ర పటానికి తెలంగాణ ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి ధుద్దిల్ల శ్రీధర్ బాబు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్,



పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు, మినిమం వేజ్ బోర్డు కమిటీ చైర్మన్ జనక్ ప్రసాద్, ఐ ఎన్ టి యు సి నాయకులు వెంకట్రావు, పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు సంఘీభావంగా నాగళ్ల బహూకరణ

మంథని, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి) పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ లకు కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పక్షాన వైనాల రాజు రైతు సంఘీభావంగా నాగళ్ళను బహుకరణ చేశారు.

## ఆకలితో ఉన్న వారి కడుపు నింపడమే నా జీవిత లక్ష్యం

**యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్**



సుల్తానాబాద్ ఏప్రిల్ 13( ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ పట్టణానికి చెందిన యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ జన్మదినం సందర్భంగా సుల్తానాబాద్ పట్టణంలోని యాచకులకు అనాధలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ ధర్మశాస్త్ర గోశాల వ్యవస్థాపక అధ్యక్షులు బండారి సూర్యం హాజరై మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా సుల్తానాబాద్ పట్టణంలో ఆకలితో ఉన్నవారికి కడుపు నింపుతున్న తుమ్మ రాజ్ కుమార్ అని ఆయనే ఎన్నో సేవలు చేస్తున్నాడని తన పుట్టినరోజు వేడుకల్లో నేను పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ కరోనా లాంటి సమయంలో కూడా ఎవరు ఎవరిని ఆదుకొని పరిస్థితుల్లో మా యువ సంకల్ప ఫౌండేషన్ ఎంతోమందికి సేవలు అందించిందని గత 26 సంవత్సరాలుగా నేను చేస్తున్న సేవలకు దేశ విదేశాల్లో నాకంటూ ప్రత్యేక గుర్తింపు వచ్చిందని అన్ని దానాల కన్నా అన్నదానం తోటే ఇంత మంచి స్థాయిలో ఉన్నానని అన్నారు ఈ కార్యక్రమంలో సభ్యులు ఆరేపల్లి సర్వేశ్. వి శ్రీనివాస్. కామనీ నిఖిలేష్. నీరజ్ కుమార్. సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## వొడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరికలు



హుజూరాబాద్ / ప్రజా జ్యోతి : హుజూరాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ వద్లూరి విజయ్ కుమార్, మాజీ కౌన్సిలర్ కొయ్యాడ కమలాకర్ శ్రీదేవి దంపతులు, బీజేపీ నాయకులు పంజాల సతీష్ లు శుక్రవారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ వీరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లూరి కిరణ్, తౌటం రవీందర్, యం.డి అప్సర్, సొల్లు బాబు, కౌరు సుగుణాకర్రెడ్డి, దేశిని కోటి, దేశిని ఐలయ్య, నేరెళ్ళ మహేందర్ గౌడ్, నందమల్ల బాబు, నరేష్, సొల్ల దశరథం, బీఆర్ గౌడ్, మేకల తిరుపతి, మిడిదొడ్డి రాజు, వల్లు తిరుపతి, గంట కిరణ్ రెడ్డి, ఉప్పరి చందు, టేకుల శ్రావన్, బండనవీణ్, ముక్క రవితేజ, తదితరులు పాల్గొన్నారు

# గంగనాల రైతన్నలకు సాగునీటి కష్టాలు

**పంటల రక్షణకు రైతుల శ్రమదానం..**
**నిరంతకపోతే పంట చేతికి రావడం కష్టమే మరి**





మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 13 ( ప్రజా జ్యోతి) :నిత్యం జలకల సంతరిం చుకున్నగంగనాల ప్రాజెక్టు కలతప్పి నేడు వెల వెల బోతుంది. కాగ గోదావరి జలాలతో బీడు భూముల ను సస్యశ్యామలం చేయాలనే సంకల్పంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పూర్వం 1959లో జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి గ్రామ శివారు లోని గోదావరి నదిపైన సుమారు రెండు మీటర్ల వెడల్పు, 2.5 మీటర్ల ఎత్తుతో డ్డుగోడ(మత్తడి)నినిర్మించారు.ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల్లోని ఆరుగ్రామాలకు చెందిన దాదాపు 2500 హెక్టార్ల వ్యవసాయభూమికి సాగునీరు అందించే లక్ష్యంతో ఈనీటిపారుదల పథకానికి రూపకల్పనచేశారు.నిరంతరంనిండుకుండలా తొణికిస లాడుతూ ఆయకట్టు రైతుల పాలిట కల్పతరువుగా ఉండి ఈ ప్రాజెక్టుప్రసిద్ధిగాంచింది. అయితే మూడు,నాలుగేండ్లుగావర్షపాతం ఎక్కువ గా నీరు వచ్చిన స్టోరెజీ లేక పోవటం తో దిగువకు నీరు పోయి నేరుగా గోదావరీ నదిలోకీ చేరుతుంది. ఇటీవల భారీ వర్షాలు కురువడం, గోదావరి ఉధృత ప్రవాహంతో వరదనీటి చేరికతో నిండు కుండను తలపించిన ఖరీఫ్ లో మంచి పంటలు పండగా రైతులు ఆనందోత్సవంలో ఉండగా రభి లో గంగ నాల ప్రాజెక్టు వెల వెల బోవటం తో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు దీంతో వేములకుర్తి గ్రామ అభివృద్ధి కమిటీ అధ్వర్యంలో 17 సంఘం లకు చెందిన సభ్యులు, రైతులు ఎగువన ఉన్న మైసమ్మ మూల, తునికీ దోరం వద్ద రాతిగోడ, గడ్డీ తో గంగనాల ప్రాజెక్ట్ కు నీ రు తెచ్చె పనీలో శ్రమదానం చేశారు. అంతె కాకగంగనాలప్రాజెక్ట్ తలుపు తుప్పు పట్టి పైకి లేవలేని స్థితిలోఉండటంసంబంధిత,నీటి పారుదల అధికారులు పర్యవేక్షణ లేక పోవటం ఓ వైపు రైతుల పాలిట శాపంగా మారీగంగ ప్రాజెక్ట్ క్రింద ఇప్పటికే వేసిన వరి పంట పోలాలు ఎండీ పోయే పరిస్థితి వచ్చింది. ఎగువన జగిత్యాల జిల్లా మూలరాంపూర్-నిర్మల్ జిల్లా పోన్ కల్ గ్రామ శివారు లో నిర్మించిన సదరు మాటు బ్యారేజీ నిర్మాణ కాంట్రాక్టు దారులు గంగనాల మాటుకాలువకు వచ్చే పాయ లో రాళ్లు చదును చేయటం తో అయకట్టు క్రింద ఉన్న ఇబ్రహీంపట్నం మండలం లోనీ వేములకుర్తి, యామపూ ర్, ఫకిర్ కోండపూ ర్, మల్లాపూర్ మండలం లోనీనడీకుట,మొగిలిపెట్,ఓబులపూర్,సంగెం శ్రీరాంపూర్,దామరాజ్పల్లి,వాల్గోండ అయకట్టుకు నీరు అందటం కష్టం గా మారీంది రైతులు విడుతల వారిగా గంగనాల కు నీరుతెచ్చె యత్నం చేయక కష్టాలు తప్పటం లేదు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి అయకట్టు ఇక్కడ నన్ను తీర్చాలని అధికారులను రైతులు కోరుతున్నారు.

**అధికారుల పర్యవేక్షణ లేక ఎండిన కాలువ....**

**అందుగుల నాగేష్ గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ వేములకుర్తి**



గంగనాల మాట కాలువ సంబంధిత శాఖ అధికారుల పర్యవేక్షణ లేక కాలువ గేటు పైకీ,క్రిందకు లేవటం లేదు ప్రస్తుతం ఎండకాలం పోలాలు వేశాం నీరు పంటలకు అందక పోవటంతో కాలువలో నీ రు లేదని శ్రమదానం చేసి నీరు తెచ్చుకునే ప్రయత్నం చేస్తున్నాం.

**గంగనాల ప్రాజెక్ట్ నీరే మా పోలాలకు ఆదారం**

**కుంచాల రాజం... రైతు వేములకుర్తి**



గ్రామం లో అదిక సంఖ్య రైతుల పొలాలకుగంగనాల ప్రాజెక్ట్ కాలువనే అధారం ప్రస్తుతంకాలువలో నీరులేక పోవటంతో ఎండకాలంపంటలు ఎలాగో అని అవేదన చెందుతున న్నమ న్నారు. సంఘల వారిగా వెళ్ళి పంటలకు నీరు తెచ్చె ప్రయత్నం చేస్తున్నమన్నారు.

# సమస్యారహిత నగరం గా తీర్చిదిద్దాలి

**రామగుండం కార్పోరేషన్ కమీషనర్ శ్రీకాంత్**



గోదావరిఖని, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి)రామగుండం కార్పొరేషన్ లో ఎలాంటి సమస్యలు లేకుండా బస్సులు లేని నగరం గా తీర్చిదిద్దాలని రామగుండం కార్పొరేషన్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ ఆదేశించారు.శనివారం కమిషనర్ కార్పొరేషన్ కార్యాలయంలో పారిశుద్ధ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరం శుభ్రంగా ఉండేందుకు పారిశుధ్య సిబ్బంది సహకరించాలని కోరారు. సమర్థవంతంగా పారిశుధ్య నిర్వహణ చేయడంతో పాటు ప్లాస్టిక్ నిషేధం అమలు, కుక్కల బెడద ,నీటి సరఫరా పైప్ లైన్ లీకేజీలు, వీధి దీపాలు, అక్రమ నిర్మాణాలు తదితర సమస్యలు డివిజన్ లలో గుర్తించి సంబంధిత అధికారులు దృష్టికి తీసుకరావాలని,పరిష్కరింపజేయడంలో పారిశుధ్య సిబ్బంది ప్రధాన పాత్ర పోషించాలని సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమీషనర్ త్రియంబకేశ్వర్ రావు, సానిటరీ ఇన్స్పెక్టర్ నాగభూషణం, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ రావు,పారిశుధ్య పర్యవేక్షకులు పాల్గొన్నారు. అనంతరం మల్లికార్జున్ నగర్ లోని పెద్ద కాలువలో కొనసాగుతున్న పూడిక తొలగింపు పనులను, కోదండ రామాలయంలో మట్టి లెవెలింగ్ పనులను కమీషనర్ పరిశీలించారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో డిజిటల్ తరగతులు ప్రారంభం

రుద్రంగి ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి: రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో శనివారం ప్రీ ప్రైమరీ (LKG&UKG), ప్రైమరి (1 నుండి 5) తరగతుల ను డిజిటల్ తరగతులుగా పాఠశాల యాజమన్యం ప్రారంభించారు. పిన్సిపాల్ హరినాథ్ రాజు మాట్లాడుతూ కాలానికి అనుగుణంగా సాంకేతికను వినియోగించుకోని ప్రతి విద్యార్థి అభ్యర్థనలో సామర్థ్యలాను పెంపొందించు కోవడానికి ఈ డిజిటల్ క్లాసులు(స్పాట్ క్లాసులు) ఎంతగానో ఉపయోగ పడతాయని అన్నారు.కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్ మాట్లాడుతూ మన జిల్లాలోనే మొట్ట మొదటగా ప్యానల్ బోర్డు సహయంతో విద్యానందిస్తున్న ఏకైక పాఠశాల మా పాఠశాల, LKG నుండి 5 వ తరగతి వరకు విద్యార్థుల సౌకర్యార్థం అన్ని క్లాసు రూమ్ లను డిజిటల్ తరగతులుగా మార్చడం చాల సంతోషమని దీని వలన విద్యార్థులకు చాల మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎరం గంగ నర్సయ్య, పడాల సురేష్ మరియు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గోన్నారు.



# దుద్ధిల్ల శ్రీపాద రావు సేవలు చిరస్మనియం



ఇల్లంతకుంట ఏప్రిల్ 13 ( ప్రజాజ్యోతి) మండల కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పలు ప్రభుత్వ ,ప్రైవేటు ఆసుపత్రులలో పండ్లు , బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాఘవరెడ్డి మాట్లాడుతూ దుదిల్ల శ్రీపాద రావు మారుమూల ప్రాంతంలో పుట్టి సర్పంచ్ స్థాయి నుండి మంథని శాసనసభ్యునిగా మూడు పర్యాయాలు చేసి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ స్పీకర్ గా సేవలందించిన వ్యక్తిగా ఆయనను కొనియాడుతూ ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకన్న, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు అంతగిరి వినయ్ కుమార్, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలపోచయ్య, సీనియర్ నాయకులు కర్ణాకర్ రెడ్డి,బడుగు లింగం మైనరిటీ అధ్యక్షులు జమాల్, ఎస్ సి సెల్ అధ్యక్షులు మచ్చ రాజేశం,బడుగు లింగం,సురేందర్ రెడ్డి అనిల్,యాస తిరుపతి, మల్లయ్య,సంపత్ రెడ్డి, చంద్రమౌళి, ఆంజనేయులు, రాజు, రవి, దాసు, కుమార్,రేగుల కార్తీక్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఒగ్గు మధు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎర్రోజు సంతోష్,శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా అంబాల ప్రభు

- **దాతల సహకారంతో ముందడుగు..**
- **నిరుపేదలకు పెద్దన్నగా...**
- **టీజిపిఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభు**



జ మ్మికుంట , ఏ ప్రిల్1 3 (ప్రజా జ్యోతి ): జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని నిరుపేద కుటుంబానికి చెందిన ఇద్దరు అమ్మాయిలకు శనివారం టీజిపిఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభు దాతల సహాయం తో వారికి వారి తల్లికి దుస్తులు అందించారు..ఈ సందర్భంగా అంబాల ప్రభు మాట్లాడుతూ జమ్మికుంట పట్టణానికి చెందిన సుమల కు గత నాలుగు సంవత్సరాల క్రితం అనారోగ్య సమస్యతో బాధపడగా తలకు నాలుగు సార్లు ఆపరేషన్ అయ్యి లక్షల రూపాయలు ఖర్చు కాగా మరింత పేదరికంలో కొట్టు మిట్టాడుతూ శారీరకంగా, మానసికంగా బాధపడుతు తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్టలు లేక పిల్లలను చదివించలేనీ స్థితిలో పిల్లలతో సహా రైల్ క్రింద పడి అత్మ హత్య చేసుకోవాలని అనుకున్న సమయం లో తెలిసిన వ్యక్తి ద్వారా విషయం తెలుసుకుని మానవత్వంతో దాతల సహకారంతో నేటి వరకు పిల్లలను జమ్మికుంట లోని సెయింట్ జోసెఫ్ స్కూల్ కరస్పాండెంట్ సునీల్ తో మాట్లాడి ఉచిత విద్య అందేలా చూస్తున్నారని తెలిపారు.. వారికి కావల సిన స్కూలు యూనిఫామ్ నోట్ బుక్స్ టెక్స్ట్ బుక్స్ స్కూల్ బ్యాగ్స్ షూ స్ కావలసిన స్టేషనరీ దాతల సహాయంతో అంది స్తున్నారని అన్నారు..మానవ సేవయే మాధవసేవ అనే నినాదంతో నిరుపేదలైన బిడ్డలను ఆదుకోవడానికి తన వంతు కృషి చేస్తున్నానని తెలిపారు. అదేవిధంగా మానవత్వంతో ఆలోచిస్తూ పేదవారి కోసం అడుగగానే ఉచిత విద్యను అందిస్తూ వారికి అండగా నిలుస్తున్న స్కూల్ యాజమాన్యా నికి, బుక్ స్టాల్ యాజమాన్యానికి, బట్టల షాప్ యజమాను లకు ధన్యవాదాలు తెలిపారు..

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మున్నూరు కాపు ప్రతినిధులు



వేములవాడ, ఎప్రిల్ 14, (ప్రజాజ్యోతి): మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వివిధ జిల్లాలకు చెందిన మున్నూరుకాపు సంఘం ప్రతినిధులు, ప్రజా ప్రతిని ధులు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వీహెచ్ హన్మంత్ రావు, దానం నాగేందర్ తో పాటు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## ఎన్నికల ప్రచార పాటల సీడీ ఆవిష్కరణ : ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి



జగిత్యాల టౌన్, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి): జగిత్యాల ప ట్ట ణ ంలో శ నివార ం రోజున జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎన్నికల ప్రచార పాటల సిడిని నాయకులు కార్యకర్తల సమక్షంలో జీవన్న పేరిట అభి మానులు రికార్డ్ చేసిన సీడీని నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి టి. జీవన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, మాజీ చైర్మన్లు గిరి నాగభూషణం, విజయలక్ష్మి, దేశాయ్, శోభారాణి, కొత్త మోహన్, చిట్ల అంజన్న, ముస్కు ఎల్లారెడ్డి, డాక్టర్ శైలేందర్ రెడ్డి, చిట్ల లత, బింగి సుమ, రజిత తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి సేవింపు, విక్రయాలు చేపడితే కఠిన చర్యలు

**--డిఎస్పీ నాగేంద్ర చారి**
**--ఐదుగురు యువకుల అరెస్ట్**
**--ఒక కేజీ 270 గ్రాముల గంజాయి స్వాధీనం**
**--పరారీలో మరికొంతమంది యువకులు**




వేములవాడ, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి): గంజాయి సేవింపు, విక్రయాలు, రవాణా చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పీ నాగేంద్ర చారి అన్నారు. గంజాయి విక్రయాలు, సేవింపుకు పాల్పడుతున్న ఐదుమంది యువకులను శనివారం అరెస్టు చేసినట్లు డిఎస్పీ నాగేంద్ర చారి తెలిపారు. వేములవాడ రూరల్ సర్కిల్ కార్యాలయంలో గంజాయి నిందితులకు సంబం ధించిన అరెస్ట్ వివరాలను డిఎస్పీ వెల్లడించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా అల్లూరి సీతారాంనగర్‌కు చెందిన, ప్రస్తుతం వేముల వాడ పట్టణం శాస్త్రీనగర్‌లో నివాసముంటున్న పరిగి పండ్ల అన్వేష్ అలియాస్ బన్నీ, వేములవాడ పట్టణం సుభాష్ నగర్‌కి చెందిన మర్రిపల్లి సురేష్ అనే ఇద్దరు వ్యక్తులు శుక్రవారం సాయంత్రం సుమారు 3.30 గంటల సమయంలో వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగాయపల్లి గ్రామం శివారులో రైతు వేదిక వెనుకాల ఇద్దరు వ్యక్తులు నిషేధిత గంజాయిని అమ్ము తున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతి తన సిబ్బందితో వెళ్లారన్నారు. అక్కడ ఉన్న ఇద్దరు వ్యక్తులు పోలీస్ వాహనాన్ని చూసి పారిపోయేందుకు ప్రయత్నంచగా వెంటేనే ఎస్ఐ తన సిబ్బందితో వారిని వెబడించి పట్టుకొని వారి వివరాలు సేకరించారన్నారు. అన్వేష్ చేతిలో ఉన్న బ్యాగ్ ఓపెన్ చేయగా టేప్‌తో చుట్టబడిన గంజాయి ప్యాకెట్ ఉందని, 1 కిలో 270 గ్రాముల గంజాయిని సీజ్ చేసి, వారిని అదుపులోకి తీసుకున్నామన్నారు. అలాగే గతంలో గంజాయి వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్‌లో ఐస్ క్రీమ్ బండి నడిపే శ్యామ్ దివాకర్, కుమ్మరి మల్లికార్జున్, భానుల వద్ద కొనుగోలు చేసి గంజాయి తాగడానికి అలవాటు– పడ్డారన్నారు. వారి దగ్గర గంజాయి కొని అమ్మగా వచ్చే డబ్బులతో జల్సాగా జీవించవచ్చనే ఉద్దేశంతో గంజాయి తాగుడుకు అలవాటు పడిన వేము లవాడలోని సుభాష్‌నగర్‌కి చెందిన భూమేష్, అంబేద్కర్ నగర్‌కి చెందిన సచిన్, అగ్రహారంకి చెందిన సాయిలకు అమ్మేవారన్నారు. వీరిలో శ్యామ్ దివాకర్ (యూపీ), మల్లికార్జున్ (వేములవాడ), కట్కూరి భాను (కామా రెడ్డి)లను వేములవాడ పట్టణంలోని అయ్యప్ప గుడి సమీపంలో పట్టుకున్నారని తెలిపారు. వీరి వద్ద నుంచి 620 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నామ న్నారు. భూమేష్, సచిన్, సాయిలు పరారీలో ఉన్నారని, వారిని త్వరలో పట్టు–కుంటామని డీఎస్పీ తెలిపారు. వేములవాడ రూరల్, టౌన్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో కలిపి సుమారు 2 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకు న్నామని తెలిపారు. జిల్లాలో గంజాయి నిర్మూలనకు పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నామని, గంజాయి నిర్మూల నలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు. గంజాయి కొన్నా, సేవించినా, రవాణా చేసినా, విక్ర యించినా కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ హెచ్చరిం చారు. జిల్లాలో గంజాయికి సంబంధించిన సమాచారం సబంధిత పోలీస్ వారికి లేదా, డయల్ 100కి అందిం చాలని, వివరాలు గోప్యంగా ఉంచుతామని డీఎస్పీ స్పష్టం చేశారు. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న కానిస్టేబుళ్లు రాజశేఖర్, తిరుపతి, శంకర్, గోపాల్, సతీష్‌లకు డీఎస్పీ రివార్డులు అందజేసి అభినందిం చారు. ఈ సమావేశంలో రూరల్, పట్టణ ఇన్‌చార్జి సీఐ శ్రీనివాస్, రూరల్ ఎస్ఐ మారుతీ, టౌన్ ఎస్ఐ అంజయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు వర్ధంతి వేడుకలు

**కాంగ్రెస్ నాయకుల ఘన నివాళి**



కరీంనగర్, ఏప్రిల్ 13, (ప్రజాజ్యోతి): మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు 25వ వర్ధంతిని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంతో పాటు నగరంలోని శ్రీపాద విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. మొదట కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శ్రీపాదరావు చిత్రపటానికి నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, మాజీ శాసనసభ్యులు ఆరెపల్లి మోహన్ లతో పాటు పలువురు నాయకులు, కార్య కర్తలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలి వద్ద గల శ్రీపాద విగ్రహానికి నరేందర్రెడ్డి, ఎండి తాజ్, శ్రావణ్ నాయక్ తో పాటు పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీపాద రావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాసనసభ స్పీకర్ గా, ఐదుసార్లు శాసనసభ్యులుగా, అజాత శత్రువుగా అందరి మన్ననలను పొంది, రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసం ఏనలేని కృషి చేసిన వ్యక్తి అని కొనియాడారు. తండ్రి ఆశయాలను తనయుడైన దుద్దిల్ల శ్రీధర్ బాబు నెరవేరుస్తూ, వారి అడుగుజాడల్లో నడుస్తూ, అభివృద్ధి విషయంలో ఒక మంథని ప్రాంతానికే పరిమితం కాకుండా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేశాడని, ప్రజా సమస్యల మీద అందుబాటులో ఉంటూ అందరి మన్ననలను పొందుతున్న శ్రీధర్ బాబు పలు పదవులను చేపట్టి తండ్రికి తగ్గ తనయుడిగా నిలిచినారని అన్నారు. శ్రీపాద రావుని ఆదర్శంగా తీసుకొని మనస్ఫూర్తిగా నివాళులు అర్పిస్తూ, వారి ఆశయ సాధన కోసం కృషి చేస్తామని అన్నారు. మాజీ శాసనసభ్యులు ఆరెపల్లి మోహన్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతిగా ఉన్న శ్రీపాద రావు ఈ రాష్ట్రానికి ఎనలేని సేవలు చేశారని గుర్తు చేశారు. స్నేహశీలి, మృదుభాషిగా పేరున్న శ్రీపాద రావు తనయుడు శ్రీధర్ బాబు రాష్ట్ర అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తు, వారి ఆశయ సాధన కోసం కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమా లలో నాయకులు వెన్న రాజ మల్లయ్య, బొబ్బిలి విక్టర్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, నిహాల్ హైమద్, కామ్రెడ్డి రాంరెడ్డి, దన్నా సింగ్, కమరుద్దీన్, కుర్ర పోచయ్య, మామిడి సత్యనా రాయణ రెడ్డి, అబ్దుల్ బారి, దండి రవీందర్, నెల్లి నరేష్, దీకొండ శేఖర్, పోరండ్ల రమేష్, గంగుల దిలీప్, కుంభాల రాజకుమార్, సలీముద్దీన్, రోళ్ల సతీష్, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, మెతుకు కాంతయ్య, కొట్టే ప్రభాకర్, జనగామ సతీష్ రావు, లైక్ ,మాదాసు శ్రీనివాస్, షహిన్షా, ఎజ్రా, గడప అజయ్, మంద మహేష్, గన్ను మహేందర్ రెడ్డి, స్వప్న శ్రీ, సిరికొండ శివప్రసాద్, దిండిగాల మధు ,మూల జైపాల్, ఖాన్ పెల్లి కీర్తి కుమార్,, నదీమ్, బాసెట్టి కిషన్ ,మాలోతు మహాలక్ష్మి, హస్త పురం తిరుమల, జ్యోతి రెడ్డి, ఉరడి లత ,పర్వత మల్లేశం, శ్రీరాముల రమేష్, ఆసిఫ్, అక్బర్, తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.







## రేషన్ డీలర్స్ అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలి

**సిపిఎం జమ్మికుంట జోన్ కార్యదర్శి శీలం అశోక్**

జమ్మికుంట, ఏప్రిల్13( ప్రజా జ్యోతి): హుజురాబాద్ డివిజన్ పరిధిలో రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నా యని, అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం జమ్మికుంట జోన్ కార్యదర్శి శీలం అశోక్ డిమాండ్ చేశారు.. శనివారం ఏర్పాటు చేసిన విలేఖ రుల సమావేశంలో మాట్లాడుతూ రేషన్ డీలర్లే పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడుతున్నారని, వారిపై నిఘా ఉంచి అవినీతి అక్రమాలకు పాల్పడే రేషన్ డీలర్ల పై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత పౌరసర ఫరాల శాఖ అధికారులు నామమాత్రపు తనిఖీలు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారని, ప్రతి రేషన్ దుకాణంలో తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. రేషన్ షాప్ నిర్వాహకులే లబ్ధిదారు నుండి బియ్యం సేకరించి బడా వ్యాపారులకు, మిల్లర్లకు అమ్ముతున్నారని ఆరోపించారు. ప్రతినెల ఈ తంతు కొనసాగుతున్నప్పటికీ పౌరసరఫరాల శాఖ కల్లుండి చూడలేని పరిస్థితి తయారయ్యిందన్నారు. డీలర్లు ప్రతినెల ఇచ్చే కాసుల కక్కుర్తి పడి రేషన్ డీలర్ల అక్ర మాలను పట్టించుకోవడం లేదన్నారు.ప్రతి గ్రామంలో చిరు వ్యాపారులు మైకులు పెట్టి బియ్యం కొంటామని యదేచ్ఛగా తిరుగుతూ రేషన్ బియ్యం సేకరించి, బడా వ్యాపారులకు అమ్ముతున్నారని, ఈ బియ్యాన్ని బడా వ్యాపారులు రైస్ మిల్లులకు తరలిస్తూ అక్రమంగా దోసుకుంటున్నారని వీరిపైన కఠిన చర్యలు తీసుకోవా లని అన్నారు. రైస్ మిల్లర్లు ప్రభుత్వం దగ్గర సేకరించిన బియ్యం కింద లెక్కలు చూపిస్తూ తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరుకాయలుగా మలుచుకుంటున్నా రని,దీనిపైన పౌరసరపరాల శాఖ అధికారి నియంత్రణ లేకపోవడం శోచనీయం అన్నారు. గత ప్రభుత్వంలో విచ్చలవిడిగా ప్రారంభమైన అక్రమ రేషన్ బియ్యం దందా నేటికి ఈ ప్రభుత్వంలో కూడా కొనసాగుతుం దని, కొత్త ప్రభుత్వం వచ్చాక నైనా కఠిన చర్యలు తీసుకొని అక్రమంగా రేషన్ బియ్యం దందాను కొనసా గిస్తున్న బాధ్యుల పైన పిడి ఆక్ట్ పెట్టి జైల్లో వేయాలని డిమాండ్ చేశారు.

## నేడు జరిగే కాంగ్రెస్ నిరసన దీక్షకు తరలిరావాలి

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ, ఏప్రిల్ 13, (ప్రజాజ్యోతి): 10 ఏళ్లు బిజెపి తెలంగాణ రాష్ట్రానికి చేసిన అన్యాయంపై, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై నేడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చేపట్టనున్న నిరసన దీక్షకు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని మండలాల బ్లాక్, మండల, పట్టణ, కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల విభాగాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు తరలిరావాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపుని చ్చారు. శనివారం ఆయన మాట్లాడుతూరాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నఇట్టి దీక్షకు చొప్పదండి నియోజక వర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కరీంనగర్, సిరిసిల్ల, హుజురాబాద్, కరీంనగర్ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలు పురుమల్ల శ్రీనివాస్, కెకె మహేందర్ రెడ్డి, ప్రణవ్ బాబులు హాజరు కానున్నారని పేర్కొన్నారు.

## వామపక్ష పార్టీల జిల్లా సదస్సును విజయవంతం చేయండి

**సిపిఐ నాయకులు ఎండి ఉస్మాన్**



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 13 ( ప్రజా జ్యోతి) : జగిత్యాల జిల్లా వామపక్ష పార్టీల సమావేశం 2024 ఏప్రిల్ 14న సిపిఐ కార్యాలయం సి ప్రభాకర్ భవన్ కోరుట్లలో జరుగుతున్నయన్నారు. 2024 ఏప్రిల్, మే నెలలో పార్లమెంటుతోపాటు 4 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలుజరుగనున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం ప్రజాతంత్ర హక్కులను కాలరాస్తూ రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతున్నదని ప్రతిపక్ష పార్టీలపై,ప్రజాస్వామ్యవాదులుపై, విభిన్న సామాజిక తరగతులపై దాడులు చేస్తున్న బిజెపి ప్రభుత్వ నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగాఈ సమావేశంనిర్వహించడంజరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి కార్మిక సంఘాలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## క్రొత్త బజాజ్ పల్సర్ 150 అప్ గ్రేడ్ మోడల్ ఆవిష్కరణ

కోరుట్ల టౌన్,ఏప్రిల్ 13 ( ప్రజాజ్యోతి ) ప్రపంచ ప్రముఖ టూవీలర్ మోటార్ సైకిల్ కంపెనీ బజాజ్ వారు పల్సర్ అమ్మకాలలో నెంబర్ వన్ ఐన శుభసంధర్భంగా క్రొత్త పల్సర్ 150 అప్ గ్రేడ్ మోడల్ ను కోరుట్లలోని కనక ప్రియ మోటార్స్ బజాజ్ షోరూంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ చేతన్ పద్యోల్ చేతులమీదుగా ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా కనక ప్రియ మోటార్స్ బజాజ్ సోరూం నిర్వహకులు మచ్చ రాము ఇట్టి వాహన విశిష్టతలు తెలపగా దీని ఎక్స్ షోరూమ్ ధర రూ₹ 1,12,301 గా తెలపారు దీనిలో బ్లూటూత్, యూ ఎస్ బి, డిజిటల్ కన్సేల్, అలాగే ఆకర్షణీయమైన క్రొత్త గ్రాఫిక్స్ తో పాటు ఈ బైక్ ఆకర్షణీయమైన 3 రంగులలో లభించును అని తెలియచేశారు, ఈ కార్యక్రమంలో షో రూమ్ నిర్వహుకులు తదితరులు పాల్గొన్నారు

## సిఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన జగిత్యాల మున్నూరుకాపు సంఘం నాయకులు



జగిత్యాల టౌన్, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి): హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తన నివాసంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో మర్యాద పూర్వకంగా కలిసి మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు పూల మొక్కను అందజేసి శాలువాతో సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం మున్నూరు కాపు వర్తక వ్యాపారుల సంఘం 2024 డైరీని సిఎంకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మున్నూరు కాపు సంఘం నాయకులు బండారి రాజ్ కుమార్, దీటి అంజయ్య పటేల్, అంగలి రాజన్న తదితరులు ఉన్నారు.

## నగదు పట్టివేత..

రుద్రంగి ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి: రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రం లోని చెక్ పోస్ట్ వద్ద పోలీసుల వాహనాల తనిఖీలు, ఎలాంటి పత్రాలు లేని ఇద్దరు వ్యక్తుల వద్ద 1 లక్ష 20 వెయిలు సీజ్ చేసినట్లు ఎస్ ఐ అశోక్ తెలిపారు..వారు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ నేపథ్యంలో 50 వేలా కంటే ఎక్కువగా ఉండగా ఎలాంటి రసీదులు లేకపోవడంతో సీజ్ చేసినట్లు తెలిపారు.. ప్రజలు ఎన్నికల నేపథ్యంలో ఎక్కువ మొత్తంలో నగదుతో ప్రయాణించేటపుడు సరైన రసీదులు వెంటబెట్టుకోవాలన్నారు..

# మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలి



ఇల్లంతకుంట ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి)తెలంగాణ రాష్ట్రంలో మత్స్య రంగం మీద ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారులందరూ ఆర్థికంగా ఎదగాలని తెలంగాణ ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పిట్టల రవీందర్ అన్నారు. మండల కేంద్రంలో ప్రకృతి పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మత్స్య సహకార సంఘాల అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సమావేశానికి రాజన్న సిరిసిల్ల జిల్లా మత్స్య సహకార సంఘం చైర్మన్ చొప్పరి రామచంద్రం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పిట్టల రవీందర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యరంగం అభివృద్ధి కోసం , మత్స్యకారుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగపరచుకొని మత్స్యకారులందరూ హార్థికంగా ఎదగాలని ఆయన సూచించారు. కేంద్ర ప్రభుత్వం 20 వేల కోట్ల రూపాయల భారీ నిధులతో దేశవ్యాప్తంగా అమలు జరుపుతున్న ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం లో భాగంగా ప్రాథమిక మత్స్య సహకార సంఘాలను మరింత బలోపేతం చేయడం కోసం , ఆ సంఘాలలో సభ్యులుగా కొనసాగుతున్న మత్స్యకారులను ఆర్థికంగా అభివృద్ధి పరిచేందుకు అనేక పథకాలను అమలు జరుపుతున్నదని అన్నారు. ప్రకృతి పర్యావరణ సంస్థ లాంటి స్వచ్ఛంద సంఘాలు మత్స్యకారులను లక్షాధికారులను చేసే దిశలో కొనసాగిస్తున్న కృషి ప్రశంసనీయమైనదని. తెలంగాణలోని మత్స్యకారులు చేపల పెంపకం విషయంలోనూ, పంపిణీ విషయంలోనూ సాంప్రదాయ పద్ధతులకు బదులుగా ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి వస్తున్న ఆధునిక విధానాలను అలవరచుకోవాలని, ముఖ్యంగా విలువల జోడింపు (వ్యాల్యూ ఆడిషన్), చేపల శుద్ధి (ఫిష్ ప్రాసెసింగ్), మార్కెటింగ్ చేపల , రొయ్యలకు సంబంధించిన పచ్చళ్ల తయారీలో అవసరమైన శిక్షణను ఇప్పించేందుకు ప్రకృతి పర్యావరణ సంస్థ లాంటి స్వచ్ఛంద సంఘాలు ఎంతో కృషి చేస్తున్నాయని . తెలంగాణలో ఉత్పత్తి చేసే చేపలకు ఇతర రాష్ట్రాలతో సహా విదేశాలలోనూ మంచి గిరాకీ ఉన్నదని, ఈ అవకాశాలను గ్రామీణ స్థాయి సహకార సంఘాలు కూడా వినియోగించుకున్నప్పుడే మత్స్యకారులు ఆర్థికంగా ఎదగలుగుతారని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా చైర్మన్ చొప్పరి రామచంద్రం మాట్లాడుతూ సాంప్రదాయ నీటి వనరులతో పాటు మిడ్ మానేర్, అన్నపూర్ణ ప్రాజెక్ట్ మల్కపేట రిజర్వాయర్ అప్పర్ మానేరు, లాంటి అనేక నీటిపారుదల ప్రాజెక్టులు అందుబాటులో ఉన్నాయని, వీటిని సద్వినియోగ పరుచుకొని మత్స్యకారులు ఆర్థికంగా మెరుగుపడేందుకు అందుబాటులో ఉన్న డ్యాములలో చేపలు పట్టుకుని ఆర్థికంగా ఎదగాలని ఈ అవకాశాలను వినియోగించుకోవాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన మత్స్యకారులు పాల్గొన్నారు.

## బీజేపీ బూత్ విజయ సంకల్ప అభియాన్ గ్రాండ్ సక్సెస్



- **7 వేల 500 మంది పోలింగ్ బూత్ కమిటీ సభ్యుల హాజరు**
- **ఒక్కో ఇంటికి 5 సార్లు వెళ్లి ఓట్లు అభ్యర్థించాలని కోరిన శివప్రకాశ్ జీ..**
- **కాంగ్రెస్ కు అభ్యర్థులే కరువయ్యారని బండి సంజయ్ ఎద్దేవా.**
- **పోలింగ్ బూత్ నాయకులే బీజేపీ హీరోలని అభివర్ణించిన సంజయ్**
- **బండి సంజయ్ గెలిచి కేంద్ర మంత్రి కాబోతున్నారని చెప్పిన దుగ్యాల ప్రదీప్ కుమార్..**



ప్రజా జ్యోతి కరీంనగర్ బ్యూరో: కరీంనగర్ లోని రాజశ్రీ గార్డెన్ లో శనివారం జరిగిన 'బూత్ విజయ సంకల్ప అభియాన్' సమావేశం ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జాతీయ సంస్థాగత సహ ప్రధాన కార్యదర్శి శివ ప్రకాశ్ జీ ఎన్నికల్లో పోలింగ్ బూత్ స్థాయిలో చేయాల్సిన కార్యక్రమాలపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఎన్నికలు జరిగే నాటికి ఒక్కో ఇంటికి 5 సార్లు వెళ్లి ఓట్లు అభ్యర్థించేలా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. వీటితోపాటు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం సాధించిన విజయాలను, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి వివరించాలని కోరారు. సమావేశానికి హాజరైన కార్యకర్తల జోష్ ను చూసిన బండి సంజయ్ "కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులే దొరకడం లేదు... కానీ బీజేపీని చూడండి.. ఇక్కడికి వచ్చిన 7 వేల 500 మంది పోలింగ్ బూత్ నాయకులంతా ఎంపీ అభ్యర్థులే.... రేపు జరగబోయే ఎన్నికల్లో ఇగ మీ దమ్ము చూపండి'' అని పేర్కొన్నారు. అంతకుముందు మాట్లాడిన బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ 'ఈసారి బండి సంజయ్ గెలిచి కేంద్ర మంత్రి కావడం కాబోతున్నారు'అని చెప్పారు. కరీంనగర్ లో బీజేపీ గెలుపు ఎప్పుడో ఖాయమైందని చెప్పిన దుగ్యాల.. ఈసారి బండి సంజయ్ కు పోలైన ఓట్లలో 51 శాతం ఓట్లు వచ్చేలా కార్యకర్తలు క్రుషి చేయాలని, తద్వారా బంపర్ మెజారిటీతో బీజేపీని గెలిపించాలని కోరారు.





## సీఎం రేవంత్ రెడ్డిని అసభ్యపదజాలంతో ట్రోల్ చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

**జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ గడ్డం మధుకర్**

రాజన్న సిరిసిల్ల, ఎప్రిల్ 14, (ప్రజాజ్యోతి): సీఎం రేవంత్ రెడ్డిని అసభ్య పదజాలంతో దూషించునందుకు శనివారం ప్రభుత్వ విప్ శ్రీ ఆది శ్రీనివాస్ గాంధీ భవన్ లో ప్రెస్ కాన్ఫరెన్స్ లో మాట్లాడిన వీడియోను అసభ్య పదజాలంతో ట్రోల్ చేస్తూ ట్విట్టర్ లో పోస్ట్ చేసినా వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనిజిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ గడ్డం మధుకర్ డిమాండ్ చేశారు. నల్ల బాలు ఐడి కలిగిన వ్యక్తి అసభ్యకరమైన వీడియోను ట్విట్టర్ (ఎక్స్) లో పోస్ట్ చేసినట్లు వెల్లదించారు. అట్టి వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఎక్స్( ట్విట్టర్) ఐడిని బ్లాక్ చేయాలని పట్టణ సీఐకు పిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి గడ్డం మధుకర్ (చోటు), చిందం శ్రీనివాస్, పైసా ఆంజనేయులు, గడ్డం కిరణ్, అకేని సత్తిష్, ముస్తఫా, నల్ల శ్రవణ్ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అలరించిన ఆర్వి లిటిల్ కిడ్స్ వార్షికోత్సవం




సుల్తానాబాద్ ఏప్రిల్ 13( ప్రజా జ్యోతి) శనివారం ఎలిగేడు మండల కేంద్రంలో గల ఆర్వి లిటిల్ కిడ్స్ పాఠశాల వార్షికోత్సవం అలరించింది. విద్యార్థిని విద్యార్థులు వివిధ వేషధారణలతో చేసిన నృత్యాలు విద్యార్థుల తల్లిదండ్రులను పలువురిని ఆకర్షించింది. ఈ సందర్భంగా ఆర్వి లిటిల్ కిడ్స్ పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ సమత మూర్తి మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని 2023లో ప్రారంభమైన ఆర్వి లిటిల్ కిడ్స్ పాఠశాల అనతి కాలంలోనే విద్యార్థుల దృష్టిని ఆకర్షించి విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతున్న సంస్థగా పేరు పొందామని స్పష్టం చేశారు. తమ పాఠశాలలో చేరే విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దే బాధ్యత మాపై ఉందని అన్నారు. మొదటి వార్షికోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించి పలువురి దృష్టిని ఆకర్షించారు. విద్యార్థిని విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురుని సంతోషంలో ముంచేస్తాయి. అనంతరం విద్యార్థిని విద్యార్థుల ప్రతిభను గుర్తించి ముఖ్య అతిథులచే బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగా రేణుక మాజీ సర్పంచ్ బూర్ల సింధుజ హర్సనపల్లి వెంకటేశ్వరరావు తోపాటు పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.